


# నవభూమి వరంగల్

అనుబంధం

20 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


### ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో

# రైతు చైతన్య సదస్సు







**కాటారం,ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో ప్రముఖ పురుగుమందుల తయారీ సంస్థ ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ వారు ప్రొడక్ట్ స్టీవార్డ్ షిప్ పేరున దేశవ్యాప్తంగా రైతులకు పురుగుమందుల వినియోగంలో తీసుకోవలసిన భద్రత చర్యల గురించి వివరించారు.ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ మహమ్మద్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో రైతు చైతన్య సదస్సు ను నిర్వహించారు.వీరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పురుగు మందుల పిచికారి సమయంలో చేయవలసినవి పురుగు మందులు కొనేటప్పుడు సరైన మందును ఎంపిక చేసుకొని పూర్తి వివరాలతో కూడిన బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని, పురుగు మందులు తీసుకొని ప్రయాణం చేసేటప్పుడు వాటిని ఒక సంచిలో భద్రపరిచి ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచి జాగ్రత్తగా ప్రయాణం చేయాలని తెలిపారు. పురుగు మందులను ఇంటి వద్ద ప్రత్యేకంగా అల్మారా లో భద్రపరిచి తాళం వేసి ఉంచాలని, ముఖ్యంగా పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలని,పిచికారి సమయంలో మందు డబ్బా కు జత చేసిన కరపత్రాన్ని లేదా లేబుళ్లను పూర్తిగా చదివి అందులో ఇచ్చిన సూచనలను పాటించాలని సూచించారు.ఎల్లప్పుడూ గాలి వీచే దిశకు అనుకూలంగా మాత్రమే మందులు పిచికారి చేయాలని, దీనికి ముందుగానే భద్రత దుస్తులు పరికరాలను ధరించి గాలి వీచే దిశలో మందును పిచికారి చేయాలని, పురుగుమందు ద్రావణాన్ని తయారు చేసేటప్పుడు చేతులకు గ్లౌజులను వినియోగించి కర్ర సహాయంతో మందులను బాగా కలపాలని తెలియజేసారు.పురుగు మందులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో ఎండ తీవ్రత తక్కువగా ఉన్నప్పుడే పిచికారి చేయాలని మందుల పిచ్ కారికి సరైన స్ప్రేయార్ లేదా సరైన యంత్ర పరికరాన్ని మాత్రమే వాడాలని,పిచికారి తర్వాత చల్లని నీటితో సంపూర్ణంగా స్నానం చేసి విశ్రాంతి తీసుకోవాలి అని తెలిపారు.చేయ కూడనివి,పురుగు మందులను ఆహార పదార్థాల తో పశు గ్రాసాలకు దగ్గరగా నిలువ చేయకూడదని, ఖాళీ అయినా పురుగుమందు డబ్బాలను శుభ్రం చేయకుండా ఆహార పదార్థాలను నిలువ చేయ కూడదని,నాజిల్లో ఏదైనా తట్టుకున్నప్పుడు నోటితో ఊది శుభ్రం చేయకూడదని తెలిపారు.ఎండ,వర్షం మంచి ఉన్నప్పుడు మందులను పిచికారి చేయకూడదని,మందుల పిచికారి సమయంలో పొగ తాగడం,గుట్కా తినడం లాంటివి చేయరాదని తెలియజేసారు.గాలికి వ్యతిరేక దిశలో పురుగు మందులు పిచకారి చేయకూడదని,పిచికారి తర్వాత నలతగా అనిపించిన లేదా అనారోగ్యం సంభవించిన డబ్బాపై ఉండే లేబుల్ తో పాటుగా డాక్టర్ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచించారు. పిల్లలతో పురుగు మందులు స్ప్రే చేయించ కూడదని,వారిని స్ప్రే చేసే పరికరాలను కూడా రానివ్వద్దని,పురుగు మందులు స్ప్రే చేస్తున్న దగ్గర ఆహార పదార్థాలను ఉంచ కూడదని తెలియ జేసారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పిట్టల ఉదయ్,తోగరి రాకేష్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు,

### పెనుగొండ గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ

# జయంతి వేడుకలు



**మహబూబాబాద్ - నవభూమి:-** ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు మానుకోట జిల్లా కేసముద్రం మండలం పెనుగొండ గ్రామంలో పివిపి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఛత్రపతి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం హైందవ ధార్మిక కార్యకర్త గంధసిరి విజయ్ భగవాధ్వజాన్ని ఆవిష్కరించారు. ధర్మ రక్షకుడు పరిపాలన దక్షుడు హైందవ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివజీ మహారాజ్ అని పివిపి ఫౌండర్ శరత్ చారి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఒకసారి శివాజీ సైనికాధికారి ఒక చిన్న ముస్లిం రాజును ఓడించి అతడి అందమయిన కోడలును తీసుకొచ్చి శివాజీ ముందు ప్రవేశపెట్టాడు.శివాజీ ఆమెతో "నా తల్లి కూడా మీ అంత అందమయినది అయిఉంటే నేను కూడా అందంగా ఉండేవాడిని" అంటూ ఆమెను తల్లిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించిన సంస్కార వాది ఛత్రపతి అని చెప్పుకొచ్చారు.శివాజీ లౌకిక పాలకుడని, శివాజీ అన్ని మతాల ప్రజలను గౌరవించాడన్నారు . ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారని గుర్తు చేసారు. నేటి పెనుగొండ గ్రామ పాలకులు కూడా శివాజీని ఆదర్శంగా తీసుకొని పరిపాలన చేయాలనీ యువజన నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పుల్లారెడ్డి, జగన్,బిజెపి నాయకులు ఉమేష్, సోమరాజు,వెంకన్న,గ్రామ సామాజిక వేత్త శంకర్,ముదిరాజ్ సంఘం గ్రామ ఉపాధ్యక్షులు సురేష్, కాంగ్రెస్ యువజన నాయకులు వర్షత్ రెడ్డి,పివిపి ఉపాధ్యక్షులు యాకన్న,భజరంగ్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్,హైందవ నాయకులు నరేష్,రాజు,నవీన్, అంబేద్కర్ యూత్ వంశీ, విశ్వకర్మ యూత్ అధ్యక్షులు శ్రావణ్, హరీష్, రాకేష్, సాయితో పాటు ఇతర గ్రామ పెద్దలు, పూర్వ ప్రముఖులు యువజనులు పాల్గొని విజయవంతం చేసారు.



## నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం :ఎస్పీ సుధీర్ రాంనాథ్

2

## ప్రతి రోజూ మెనూని పక్కాగా అమలు చేయాలి



3

# టెన్త్ టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయండి

### ఎస్ఎఫ్ఐ కాటారం మండల అధ్యక్షుడు టి.సాగర్



**కాటారం,ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** భారత విద్యార్థి సమైక్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెల 21,22 తేదీల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో టెన్త్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగు తుందని,కావున కాటారం మండలంలో ఉన్నటు వంటి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ పాల్గొని టాలెంట్స్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ టాలెంట్ టెస్ట్ ముఖ్య ఉద్దేశం మొదటిసారి బోర్డ్ ఎగ్జామ్ వ్రాయ బోతున్న విద్యార్థులకు అవగాహన కోసమేనని అదేవిధంగా టాలెంట్ టెస్ట్ పేపర్ హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ప్రిపేర్ చేసి విద్యార్థులకు అంద జేయడం జరుగుతుందని అన్నారు.అందరు విద్యార్థులు మొదటిసారి ఎగ్జామ్ వ్రాయ బోతున్నారని వాళ్ళకు అవగాహన కోసం అదే విధంగా సంవత్సరకాలం చదివిన చదువును పరీక్షించు కునే మంచి అవకాశం ఉంటుందని అందరూ ఈ పదో తరగతి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటలో ఎమ్మెల్సీగా నేతకానీ జాతీయ యువజన అధ్యక్షులు సచిన్ గోమాసేని నామినేట్ చేయాలి

### నేతకాని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి రాజబాబు

**మహాముత్తారం ఫిబ్రవరి19 నవభూమి:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నేతకానీ యువనాయకులు యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న విజనరీ లీడర్ సచిన్ గోమాసే గారికి %మీూ% కోట %మీాజ% గా అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని పత్రిక ముఖంగా నేతకానీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి తాటిపల్లి రాజబాబు నేత కోరారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి అడుగు జాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని శ్రీధర్ బాబు గారి నాయకత్వాన్ని బలపరుస్తూ యువతని సక్రమైన మార్గంలో నడిపిస్తున్న విజనరీ లీడర్ సచిన్ గోమాసే గారని ఆయన అన్నారు. చెడు వ్యసానాలకి బానిస అయి తల్లి దండ్రులకి భారంగా మారుతున్న యువతని జీవితం యొక్క విలువ తెలియచేస్తు తన అమూల్య మైన సందేశంతో యూత్ ని సక్రమంగా, సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. అనేక సేవ కార్యక్రమలు చేస్తూ నేటి యువతకి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సచిన్ నేత సమాజానికి చేసే సేవలని ఆదర్శంగా తీసుకొని కొంత మంది యూత్ సామాజిక స్పృహతో గ్రూప్ గా ఏర్పడి వారు కూడా సమాజం లో పేద ప్రజలకి వారి వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. యూత్ ఏ కార్యక్రమం చేసిన దానికి సచిన్ గోమాసే గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తు అతని సలహాలు సూచనలు పాటిస్తున్నామన్నారు. ఈ మధ్యలో యమనపల్లి సమ్మక్క. సారక్క జాతర సామాజిక సేవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తే దానికి సచిన్ నేత గార్ని ముఖ్య అతిధిగా ఆహ్వానించి వారి పైన గౌరవన్ని చాటుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచిన్ అభిమానులు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎలాంటి పదవులు లేకున్నా అంబేద్కర్ భావజాలన్నీ అణువణువూ నింపుకొని సమాజ సేవ మాత్రమే లక్ష్యంగా శ్రీధర్ బాబు గారి నాయకత్వం లో పనిచేస్తూ యువత కి ఆదర్శంగా నిలుస్తున్న సచిన్ గోమాసే గార్ని %మీూ% కోట %మీాజ% గా నామినేట్ చేయాలని పత్రిక ముఖంగా విన్నవించారు.మా నేతకానీ సమాజానికి 1000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వర్గీకరణలో ప్రత్యేక గ్రూప్ లో చేర్చి జనాభా ప్రాతి పాధికనా రిజర్వేషన్ కేటాయించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ జిల్లా యూత్ ప్రెసిడెంట్ ఆలోత్ రూబీన్ నాయక్, ట్రాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పిలుమారి రమణార్,నేతకానీ యువ నాయకులు రత్నం రాంచంధర్, నేతకానీ యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి రాజబాబు నేత పాల్గొన్నారు.



# నేర రహిత సమాజమే

## మన అంతిమ ధ్యేయం :ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

- పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలి
- నేర శాతం తగ్గింపునకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం
- ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలి
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్








**మహబూబాబాద్ ఫిబ్రవరి 19, నవభూమి:**బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులందరితో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని,రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని, ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర, న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా,వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

## డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను

# విజయవంతం చేయండి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

**కాటారం,ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా డివైఎఫ్ఐ శాఖ ఆధ్వర్యంలో మార్చి 25,26 తేదీలలో జిల్లా కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపును ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ డివైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లాలో రెండు సంవత్సరాల పాటు వినూత్న కార్యక్రమాల్ని అనేక రకాల సమస్యల పైన ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అంశాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించిందని,అంతే కాకుండా పెరిగిన ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేసిందని,అదే కాకుండా మహిళల సమస్యల మీద అత్యాచారాల మీద హత్యల మీద ఇట్లా దేశవ్యాప్త సమస్యల మీద ఎప్పటికప్పుడు స్పందించిందని,స్పందిస్తుందని అంతే కాకుండా గంజాయి డ్రగ్స్ నిర్మూలించాలి - సమాజాన్ని కాపాడుకోవాలని అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా 120 కిలోమీటర్లు 7 రోజులపాటు 36 గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి విజయవంతం చేసు కున్నదని అన్నారు.ఇట్లా జిల్లా వ్యాప్తంగా విద్యార్థి యువజన ప్రజా సమస్యల నిరంతరం స్పందిస్తుందని భగత్ సింగ్ స్ఫూర్తితో ఈ దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వం అనే సమైక్యత వాదంతో సోషలిజం లక్ష్యంతో ముందు కు సాగుతుందని,భవిష్యత్తులో భూపాలపల్లి జిల్లాలో కోల్ శుద్ధి కర్మాగారం, సిమెంట్ కర్మాగారం, జెన్ కో సింగరేణి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని జిల్లాలో ఉన్న 75 శాతం మంది యువకులకు ఉద్యోగాలు కల్పించాలని, అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన సమస్యల మీద పోరాటాన్ని రూపొందించేందుకు ఈ మహా సభలలో చర్చించ బోతున్నామని పేర్కొన్నాడు. అదే విధంగా తగ్గుతున్న నైతిక విలువలు అధ్యయనాన్ని పెంపొందించేందుకు డివైఎఫ్ఐ నూతన వినూత్న కార్యక్రమాన్ని చేసేందుకు మహాసభలో రూపకల్పన చేయ బోతుందని దానికి మార్చి 25, 26 తేదీలలో జరిగే మహాసభల విజయవంతానికి మేధావులు,పెద్దలు, శ్రేయోభిలాషులు,జిల్లాలో ఉన్న ఉన్నత స్థాయి వర్గం విద్యార్థి యువజనులు ప్రజలు ప్రతి ఒక్కరు ఆర్థిక,హార్థిక ప్రత్యక్ష పరోక్ష సహాయ సహకారాలు అందించి మహాసభల విజయవంతానికి కృషి చేయాలని కోరారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 19** జిల్లా వ్యాప్తంగా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు.బుధవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ వాగును డీసీపీ రాజ మహేంద్ర నాయక్తో కలిసి కలెక్టర్ స%శీ%దర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదని ఇసుక వాగుల్లోని ఒండ్రుమట్టి తరలింపును అరికట్టేందుకు వాగుల్లోకి వెళ్ళేదారుల్లో ట్రెంచ్ లు తవ్వి ట్రాక్టర్లు వెళ్లకుండా కట్టడి చేయాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.రఘునాథపల్లి మండలం, కోమల్ల టోల్ గేట్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును పరిశీలించి, కట్టుదిట్టమైన నిఘాతో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అనంతరం రఘునాథపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, పర్యవేక్షించారు.ఈసందర్భంగా వివిధ రికార్డులను పరిశీలించి, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతినపూర్తిచేయాలని సూచించారు.ఈతనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ వసతి.గృహాల్లో జిల్లా అధికారులు రాత్రి బస

**జనగామ నవభూమి ఫిబ్రవరి 19** జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో జిల్లా అధికారులు బుధవారం రాత్రి బస చేయనున్నారు.(1)అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ – టీజీఎంఆర్ఈఐఎస్ బాలుర పాఠశాల – శామీర్పేట్, జనగామ(2)అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ – ఎస్సీ బాలుర వసతి గృహం – పాలకుర్తి(3)యూనిట్ – 1 స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని – ఎస్సీ బాలికల వసతి గృహం – జనగామ(4)జనగామ ఆర్డీవో గోపీరాం – గిరిజన సంక్షేమ వసతి గృహం (బాలుర) – చంపక్ హిల్స్, పసరమడ్ల(5)ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవో వెంకన్న – టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్/జూనియర్ కళాశాల (బాలుర) – పల్లగుట్ట రోడ్, ఘనపూర్ (స్టేషన్)(6)జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర – ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ఎస్ (బాలుర) – జనగామ(7)జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్ – ఎస్సీ వసతి గృహం – బచ్చన్నపేట(8)ఈఈ ఎంబీ (ఇంట్రా) శ్రీకాంత్ – బీసీ వసతి గృహం – నర్మేట(9)జిల్లా మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్ – టీజీఎంఆర్ఈఐఎస్ బాలుర పాఠశాల – శామీర్పేట్, జనగామ(10)జిల్లా పంచాయతీ అధికారి స్వరూప – టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాల జూనియర్ కళాశాల (బాలికల) – ఘనపూర్ (స్టేషన్)(11)డీఎం పౌరసరఫరాల అధికారి హాతీరాం – సాంఘీక సంక్షేమ వసతి గృహం – జనగామ(12)రాజేందర్ రెడ్డి, జిల్లా సహకార శాఖ అధికారి – బీసీ సంక్షేమ వసతి గృహం – 2 (బాలుర) – యశ్వంతాపూర్, రఘునాథపల్లి(13)మాధవీ లత, ఎస్సీ కార్పొరేషన్ అధికారి – కేజీబీవీ, చిల్పూర్ (14)రాధా కిషన్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి – బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, జాఫర్గడ్(15)వసంత, డిఆర్డిఓ – సాంఘిక సంక్షేమ వసతి గృహం (బాలికల), పాలకుర్తి(16)చంద్రమోహన్, తహసీల్దార్ – ఎస్సీ బాలుర వసతి గృహం, కొడకండ్ల(17)శ్రీధర్ రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి – బీసీ బాలుర వసతి గృహం, దేవరుప్పుల జిల్లాలోని 17 ప్రభుత్వ వసతి గృహాల్లో 17మంది జిల్లా అధికారులు బుధవారం రాత్రి బస చేయనున్నారు.

## డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని

# మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించండి

- తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం
- రాష్ట్రఅధ్యక్షులు,ప్రతాపగిరి.విజయ్ కుమార్

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి19** ఉపాధ్యాయ ఎమ్మెల్సి ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని మొదటి ప్రాధాన్యత ఓటుతో అధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర బీసీబహుజనసంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రతాపగిరి.విజయ్ కుమార్ పిలుపునిచ్చారు.బహుజనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో రాష్ట్రప్రధాన కారదర్శి ఏనుగుతల యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన.ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఇండిపెండెంట్ ఏంఎల్సీగా బరిలో నిలిచిన (టిఎస్సిపిఎంయు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యతతో ఓటువేసి గెలిపించ గలరని ఈసందర్బంగా విజ్ఞప్తిచేస్తూన్నామని తెలిపారు. దేశానికి స్వతంత్ర%శీ% వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో బీసీలు వెనుకబడి వున్నారని తెలిపారు.అనేక సంవత్సరాల నుండి ఈయొక్క వర్గాల అభివృద్ధి కొరకు అనేక మంది కృషి చేయలేక పోయారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల హక్కులు సాదించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శిలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులుగా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూన్నారని అన్నారు అందులో భాగంగానే డా.కొలిపాక. వెంకట స్వామి ప్రస్తుతం ప్రభుత్వ డాక్టర్అయివుండి ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్యను బోదిస్తూన్నారని తెలిపారు. అలాగే అనేకసామజికంగా సేవాకార్యక్రమాలుచేస్తూ డాక్టర్గా నిరుపేదలకు ఉచితంగా వైద్యం సహాయం



అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమ%శీ%లో పాల్గొంటు బాధ్యతగా కృషి చేయడం జరుగుతుందన్నారు, అలాంటి వ్యక్తి కొలిపాక.వెంకటస్వామి ప్రభుత్వ ఉద్యోగానికీ రాజీనామా చేసి సమాజానికి సేవాచేయాలనీ గొప్పసంకల్పంతో వచ్చారని తెలిపారు. బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారు కాబట్టి వారికి తప్పనిసరిగా మొదటి ప్రాధాన్యతతో ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరుతున్నమని తెలిపారు.ఈ సమావేశంలో బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు బోయిని ఎల్లేష్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ మెనూని

# పక్కాగా అమలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 19** విద్యార్థులకు అందించే ఆహారం పట్ల ప్రతి రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ సిబ్బందిని ఆదేశించారు.బుధవారం, జిల్లాలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామ పంచాయతీలో కేజీబీవీ పాఠశాలను జిల్లాఅదనపుకలెక్టర్(రెవెన్యూ) రోహిత్ సింగ్ బుధవారం సందర్శించి, పరిశీలించారు.ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఎక్కడ నుంచి వచ్చారని?ఎలా చదువు తున్నారు?ఉదయంఅల్పాహారం,మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో వృద్ధిలోకి రావాలని మార్గనిర్దేశం చేశారు.అలాగే ప్రతిరోజూ సరుకుల నాణ్యతను నిశితంగా పరిశీలించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు సమయానుగుణంగా రుచికరమైన పోషక ఆహారాన్ని విద్యార్థులకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ లను తనిఖీచేసి సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అదే విధంగా మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,పర్యవేక్షించారు.ఈసందర్భంగా రైతు భరోసా పథకం కింద యోగ్యం కాని వ్యవసాయ భూములను జాబితాలో ఎలాంటి తప్పులు



దొర్లకుండా సరైనవిధంగా గుర్తించాలని సూచించారు.ఈ పరిశీలనలో అదనపుకలెక్టర్ వెంట తహసీల్దార్ సరస్వతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత

**కాటారం,ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని పక్కా సమాచారం మేరకు కాటారం ఎస్ఐ మ్యాక.అభినవ్, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా బొప్పారం క్రాస్ వద్దకు చేరుకునే సరికి ఒక టాటా ఏసీ ట్రాలీలో సుమారు 8 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యం వేసుకొని గారెపల్లి వైపు వాహనం వస్తుంది.దానిని చెక్ చేసి పిడియస్ బియ్యం అని నిర్ధారించి బియ్యం తరలిస్తున్న డ్రైవర్ మంతెన రమేష్ పై,వాటినీ సేకరించి తరలిస్తున్న తాళ్లపేల్లి సమ్మయ్య లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ అభినవ్ తెలిపారు.



# జిల్లా పరిషత్ కంబాలపల్లి పాఠశాలలో పీఎం శ్రీ పథకం కింద కెరీర్ గైడెన్స్ కార్యక్రమం



**మహబూబాబాద్ ఫిబ్రవరి 19 నవభూమి:** జిల్లా పరిషత్ కంబాలపల్లి పాఠశాలలో పీఎం శ్రీ పథకం లో భాగంగా విద్యార్థులకు నిపుణుల ప్రసంగం (ఎక్స్‌పర్ట్ టాక్), కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఖాసీం పాషా,వరుణ్ అయ్యప్ప నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, జీవితాన్ని సానుకూల దృక్పథంతో ఎదుర్కోనాలని సూచించారు.ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తి అభివృద్ధి మార్గదర్శకాన్ని అందించడంతో పాటు, సమాజంలో సమానత, గౌరవ భావాలను పెంపొందించడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ బాబు, ఉపాధ్యాయులు ఎస్. విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహెన్ బీ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాణి, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుంగేందర్, ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మహబూబాబాద్‌లో రైస్ మిల్లులపై అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మహబూబాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి :**మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సాయి, జగదాంబ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె. వీరబ్రహ్మచారి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లుల రికార్డులను పరిశీలించి, ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ప్రకారం వెంటనే పూర్తిచేయాలని మిల్లర్లను ఆదేశించారు. ఖరీఫ్ 2024-25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా, వేగంగా అమలు చేయాలని సూచించారు.మిల్లులకు సంబంధించిన పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, జిల్లాలో సంబంధిత శాఖలు నిత్యం తనిఖీలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## పెండింగ్‌లో ఉన్న విద్యారంగ

# సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్




**మహాముత్తారం ఫిబ్రవరి19 నవభూమి:** భూపాలపల్లి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ జంగేడు పాఠశాలలో డీటీఎఫ్ భూపాలపల్లి మండల శాఖ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు పి. రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలన్నీ పెండింగ్ లో ఉన్నాయని ఆ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో అమలు చేయాల్సిన పిఆర్సి ని ఇప్పటికి కూడా అమలులోకి రాలేదని వెంటనే పిఆర్సి ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానమును అమలు చేస్తామని గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిందని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని వారు చెప్పినట్టుగా సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఇప్పటివరకు నాలుగు డీఏలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని కోరారు. ఎన్ ఈ పి 2020ని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని దానికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని ఎన్ఈపి 20ని రద్దుచేసి శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విద్యా విధానాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కీ తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు గట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలు మరియు అన్ని వర్గాల పేద ప్రజల పిల్లల కు గ్రామాలలో విద్య అందుబాటులో ఉండే విధంగా ఉపాధ్యా ఉద్యోగులు తమ సొంత వ్యక్తిగత అవసరాలను ముఖ్యమైన సందర్భాల్లో వాడుకొనుటకు వీలుగా జెడ్పి జిపిఎఫ్ లో జమ చేసుకున్నటువంటి సొమ్మును నిబంధనలకు లోబడి పార్ట్ ఫైనల్ బిల్స్ చేసి పంపిస్తే నెలల తరబడి పెండింగ్ లో పెడుతున్నారని అదేవిధంగా ఉద్యోగి అనారోగ్యానికి గురైనప్పుడు ఈహెచ్ఎస్ లో సరియైన వైద్య సదుపాయం లేని కారణంగా అతడు వైద్యం కోసం వ్యక్తిగతంగా అప్పు తీసుకుని వైద్య చేసుకున్న తర్వాత ఆ సొమ్మును రీఎంబెర్స్మెంట్ రూపంలో నిబంధనకు లోబడి ప్రభుత్వము నుండి తీసుకునుటకు వీలుగా మెడికల్ బిల్స్ ను చేసి పంపిస్తే నెలల తరబడి పెండింగ్ లో మగ్గుతున్నాయని జెడ్పి జిపిఎఫ్ మరియు మెడికల్ బిల్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి టి. గోవర్ధన్ అధ్యక్షత వహించగా మండల ఎన్నిక అధికారిగా జోనల్ నిర్మాణ బాధ్యులు గట్ల శ్రీనివాస రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించి పాత కమిటీని రద్దుచేసి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఆమోదింప చేయడం జరిగింది. డిటిఎఫ్ భూపాలపల్లి మండల కొత్త శాఖ అధ్యక్షులుగా జి .అపర్ణ (జెడ్పి హెచ్ఎస్ జంగేడు) ప్రధాన కార్యదర్శిగా టి. గోవర్ధన్ (ఎంపీపీఎస్ సుభాష్ కాలనీ) ఉపాధ్యక్షులుగా జె నరేష్, బి. మౌనిక, ఈ, జంపయ్య, కార్యదర్శులుగా కే. శ్రీధర్ రెడ్డి, కె. రాజు, కె. ప్రశాంత్ కుమార్, ఏం . రామకృష్ణ, జిల్లా కౌన్సిలర్స్‌గా సిహెచ్. అశోక్, ఎస్. వీరన్న, సిహెచ్. సుదర్శన్, ఏ . జయ ప్రకాష్, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఏ. రవి (మైనారిటీ గురుకుల ప్రిన్సిపాల్) సభ్యులు వి. విష్ణుమూర్తి, ఎం. రమేష్ కుమార్ లు నియామకమయ్యారు.

# రాత్రి వేళలో గురువైన జిల్లా పాలనాధికారి

- గణితం, విజ్ఞాన శాస్త్రంపై పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్
- పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్ట
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 19** రాత్రి వేళలో బుధవారం జిల్లాపాలనాధికారి గురువైనారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐదవతరగతి విద్యార్థు లతో కలసి మాట్లాడారు. టేబుల్స్ ఎంత మందికి వస్తాయి? పలు విద్యార్థులను 9, 11,12, 13, 14వ టేబుల్ ను అప్పుజెపాలని అడుగడ%శీ%తో. వెంటనే వారు సరిగ్గా చెప్పడంతో కలెక్టర్ ఎంతగానో సంతోషించి, అభినందించారు. కొంతమంది విద్యార్థులు తడబడటంతో నిరంతరం టేబుల్స్ ను సాధన చేయాలని, చక్కగా చదువుకోవాలని సూచించారు.అదే విధంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తోన్న ప్రత్యేక తరగతుల్లోని విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు.ఈనేపథ్యంలో మాక్ టెస్టులో ఎన్నిమార్కులు వచ్చాయని?పది ఫలితాల్లో 500, 540కి పైగా మార్కులు ఎంతమంది సాధిస్తారు?విజయోస్తు స్టడీ మెటీరియల్ను ప్రతిరోజూ సాధన చేసి, మార్చ్ చివరికల్లా పూర్తిచేయాలని సూచించారు. గణితంలోని సెట్స్, ట్రిగనామెట్రీ, మెన్సురేషన్, రియల్ నంబర్స్, లీనియర్ ఈక్వేషన్స్, జామెట్రీ, పాలినామియల్స్ వంటి తదితర అంశాలపై, అలాగే విజ్ఞాన శాస్త్రం సబ్జెక్టులోని రసాయన శాస్త్రంలోని పలుఅంశాలపై గురువుగా మారి, సైన్ టీటా, కాస్ టీటా, కొసిక్ టీటా టేబుల్‌ను, మిగతా అంశాలను వారికి క్షుణ్ణంగా అర్థమయ్యేవిధంగా బోధించారు.ఈక్రమంలో విద్యార్థుల్లోవ్యక్తిత్వ వికాసాన్నిపెంపొందిస్తూ ఎలాంటి ఒత్తిడికి గురువ్వకుండాచదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని, పరీక్షలకు తక్కువ సమయం ఉన్నందున ప్రత్యేక తరగతుల్లో సబ్జెక్టులవారీగా సాధనచేయించివిద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా సన్నద్ధ మవ్వాలన్నారు.,విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడిని దరిచేర నివ్వొద్దని, పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఈ మేరకు విద్యార్థుల్లో ఉత్తేజాన్ని, ఆత్మ విశ్వాసాన్ని మరింతగా నింపారు. విద్యార్థులందరినీ ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ రవి కుమార్,ఏటీపీ ఆర్. శ్రీనివాస్, డీడబ్ల్యూ జవహర్ లాల్, సీనియర్ ఫ్యాకల్టీ స్లీవరాజు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాల్లో జిల్లా కలెక్టర్ రాత్రి బస

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ నవభూమి** జిల్లాలోని ఘనపూర్(స్టేషన్)మండలంలోని రెసిడెన్షియల్ పాఠశాలలు,వసతి గృహాల్లో మహాత్మా జ్యోతిభా పూలే బాలురపాఠశాల, కళాశాలలో జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం రాత్రి బస చేయనున్నారు.అదే విధంగా జిల్లా అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు కూడా వివిధ మండలాల్లోని వసతిగృహాల్లో రాత్రి బస చేయనున్నారు.

పాలకుర్తి క్షేత్రాన్ని పట్టించుకోని,

# తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలి

### సాహితీవేత్త, ఎంప్లాయిస్ వాయిస్ సంపాదకులు క్యామ వెంకటేశ్వర్లు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 19** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం స్వయంభూ సోమేశ్వర స్వామి నిలయం, మహాకవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలం అయిన పాలకుర్తి క్షేత్ర అభివృద్ధిని ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు మరింత పట్టించుకోవలసిన అవసరం ఉందని సాహితీవేత్త, ఎంప్లాయిస్ వాయిస్ సంపాదకులు క్యామ వెంకటేశ్వర్లు అన్నారు.క్యామ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం సోమేశ్వర స్వామి అర్చన అనంతరం పాల్కురికి సోమనాథుని విగ్రహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. వెంకటేశ్వర్లు వెంట ప్రఖ్యాత నర్తకి అడుసుమల్లి సుజాత, పోలీస్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి, సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, దేవస్థాన పంచాంగ కర్త మత్తగజం నాగరాజు శర్మ, దేవస్థానం సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, మేరుగు మధుసూదన్ తదితరులున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**కాటారం,ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో బుధవారం రోజున మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కాటారం ఎస్ఐ తన సిబ్బంది తో కలిసి విలాసాగర్,గంగారం గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా,ఎలాంటి అనుమతి పత్రాలు, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ తడలా సందీప్ తండ్రి.సారయ్య పై ,ట్రాక్టర్ ఓనర్ తాళ్ళ శేకర్ ను,ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను విలాసాగర్ గ్రామం వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్ఐ మ్యక అభినవ్ తెలిపారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ సరైన వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినచో అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీస్కుంటామని హెచ్చరించారు.



# పాలకుర్తి మండల కేంద్రంలో హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేసిన ఆడిషనల్ కలెక్టర్

### ఆడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 19** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో బీసీ, ఎస్సి హాస్టళ్లను ఆడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థుల వసతులు,భోజన మెనూను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా




**వరంగల్ నవభూమి :** పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తయారు చేసిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేయాలని కమ్యూనిస్టు పార్టీలు ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వివిధ వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా ఐక్య కమ్యూనిస్టు నాయకులు మాట్లాడారు. ఎల్ఐసి 100% ప్రైవేట్ పరం చేయడాన్ని తక్షణమే విరమించుకోవాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపివేయాలని డిమాండ్ చేశబుూరు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కు 50 శాతం నిధులు పెంచాలని, జిడిపిలో విద్య వైద్య రంగాలకు మూడు శాతం నిధులు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సిపిఎం జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల, సిపిఐ ఎంఎల్ నీ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఎంసిపిఐయు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, ఎస్ యుసిఐ నాయకులు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పలుగుల ఎస్సీ కాలనీలో పులి సంచారం

**మహాదేవపూర్ నవభూమి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని పలుగుల ఎస్సీ కాలనీలో పులి సంచారం(%ఱఅస్త్రవతీ తీశ్రీఎఱఅస్త్ర% )కలకలం రేపింది. ఓ లారీ డ్రైవర్ పులిని చూసి భయంతో పరుగులు తీశాడు. వెంటనే సమాచారాన్ని గ్రామస్తులకు తెలిపాడు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు పులి జాడ కోసం నాలుగు బృందాలుగా ఏర్పడి అన్వేషిస్తున్నారు.సమీప గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో పులి సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని ప్రజలు తీవ్ర భయాందోళన గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి పులిని బంధించాలని కోరుతున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన పలువురు కాంగ్రెస్ నేతలు

### కాంగ్రెస్ పాలనపై విరక్తిచెందే పార్టీ మారుతున్నామంటున్న నేతలు

### కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికిన దశరథ్ నాయక్







**కడ్తాల్,ఫిబ్రవరి 19,నవభూమి:**-కడ్తాల్ మండలంలోని గోవిందాయి పల్లి తండా గ్రామపంచాయతీ నుండి పలువురు యువ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యువకులను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ కండువా కప్పి పార్టీలో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పాలన నచ్చక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో కేతావత్ గణేష్, పాత్లావత్ జైపాల్, కెతావత్ గోపాల్, సభావత్ మునిందర్, సభావాత్ దశరథ్, సభావత్ నరి, సభావర్ మల్లేష్ లను స్థానిక నాయకులతో కలిసి పార్టీలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్ ప్రియా రమేష్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు సంతోష్ కుమార్ గోపాల్ అంజి హంజెద్ శివరాం దాస్య గోపాల్ శ్రీకాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి

**శ్రీరంగాపూర్- నవభూమి ఫిబ్రవరి 19** మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు జె,రాము సహాయక కార్యదర్శి కే నాగేష్ సాంస్కృతిక కార్యదర్శి గార్ల ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.తన ధీరత్వంతో నియంతృత్వాన్ని ఎదిరించి సామాజిక రాజస్థాపనతో సబ్బండ వర్గాలకు పాలనలో భాగస్వామ్యం కల్పించిన చత్రపతి శివాజీ మహారాజ్ గారి 395వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు. ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం చూపిన మార్గం మాకు ఆదర్శం అని కొనియాడుతూ ఆయన జయంతి నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బుచ్చన్న , %=జూ ష్ట్ర%,ఎల్ల స్వామి , పూల రంగన్న, పశుల వెంకటయ్య %వీ౧% షరీఫ్, కుమ్మరి వెంకటయ్య, తెలుగు మహేష్, జి గోపాల్, ఎల్ల స్వామి, మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

